సాగునీటి సమరానికి సన్నద్ధం

సాగునీటి సంఘాల ఎన్నికల వేడి మొదలైంది. నేడో, రేపో ఎన్నికల నగారా మోగనుంది. ఈ ప్రక్రియకోసం అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. తుఫాను కారణంగా నోటిఫికేషన్ విడుదలకు రెండు రోజులు ఆలస్యమైంది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 17 నుంచి నవంబరు 24 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ నెల 20లోపు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, ప్రాజెక్టులు, హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ల పరిధిలోని సర్వే నంబర్ల ప్రకారం రైతుల జాబితాను తయారు చేసేలా రెవెన్యూ యంత్రంగా కసరత్తు ప్రారంభించింది. పార్టీలకతీతంగా కుదిరితే రాజీ .. లేకపోతే పోటీ.. అన్నతీరులో అన్నదాతలు సమరానికి సన్నద్ధమవుతున్నారు.

– రాయదుర్గం:


హెచ్ఎల్సీ కాలువ

- రెండు రోజుల్లో విడుదల కానున్న సాగు నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్
- బీటీపీ చైర్మన్ కుర్చీ కోసం పాకులాట
- నవంబబర్ 24 లోపు పూర్తిచేసేలా మార్గదర్శకాలు
- రైతుల మధ్య మొదలైన ఎన్నికల కోలాహలం
- ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని రైతు సంఘాలు డిమాండ్

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని ఎంఐ ట్యాంకులు (చెరువులు), ప్రాజెక్టులు, హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ పరిధిలో 61 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలా అధికారులు కార్యచరణ సిద్ధం చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండలంలో బీటీపీ పరిధిలో నాలుగు సంఘాలకు అధ్యక్షులు, పూలకుంట, రంగసముద్రం ఎంఐ ట్యాంకులకు డబ్ల్యూ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు. డి హీరేహాళ్ మండలంలో దొడగట్ట, మల్లికేతి, మడెనహళ్లి, గొడిశెలపల్లి, బొమ్మనహాళ్ మండలంలో శ్రీధరఘట, రాయదుర్గం మండలంలో వేపరాళ్ల, బీఎన్హళ్లి, నాగిరెడ్డిపల్లి, కణేకల్లులో కృష్ణారెడ్డి, కళేకుర్తి ఎంఐ ట్యాంకులు, హెచ్ఎల్సీ పరిధిలోని బొమ్మనహాళ్ మండలంలో హరేసముద్రం, ఉద్దేహాళ్, బండూరు, కొలగానహళ్లి, శ్రీధరఘట్ట, కల్లుదేవనహళ్లి, బొల్లనగుడ్డం, కణేకల్లు పరిధిలోని బెణికల్లు, ఉడేగోళం, కణేకల్లు, వజ్రకరూరులో పాల్తూరులో ఎన్నికలు నిర్వహించనున్నారు.

- కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 25 డబ్ల్యూ ప్రెసిడెంట్లు, 2 ఆర్ఎఫ్ఎంసీ బీటీపీ కమిటీలు ఉన్నాయి. బ్రహ్మసముద్రంలోని పాలవెంకటాపురం, ఎరడికేర, కన్నేపల్లి, బ్రహ్మసముద్రం, ఎస్.కొండాపురం, తీటకల్లు, బైరసముద్రం, కళ్యాణదుర్గంలో పాలవాయి, చాపరి, ముద్దినాయనపల్లి, కంబదూరులో రాళ్ల అనంతపురం, గూల్యం, నూతిమడుగు, పాలూరు కొత్తచెరువు, కుందుర్పిలో మలయనూరు, నిజువళ్లి, కుందుర్పి, శెట్టూరులో ములకలేడు, శెట్టూరు, యాటకల్లు, కనుకూరు, తిప్పనపల్లిలో ఎన్నికలు జరగనున్నాయి.
- ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండలో బూదగవి, హవళిగి, డోనేకల్లు, వజ్రకరూరులో ఏ రాంపురం, బెళుగుప్పలో గంగవరం, శీర్పి, శ్రీరంగాపురం, కూడేరులో ఇప్పేరు, మరుట్ల, రామాచంద్రాపురం ఎంఐ ట్యాంకులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

ప్రతి కమిటీలోనూ 6 నుంచి 8 మంది సభ్యులు..
సాగునీటి ప్రాజెక్టుల పరిధిలోని నీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. మూడు దశల్లో ఎన్నిక ప్రక్రియ చేపడతారు. ఒక్కో సాగునీటి సంఘంలో ఆరు నుంచి ఎనిమిది మంది సభ్యులు ఎన్నుకుంటారు. వీరిని టీసీ మెంబర్లుగా పిలుస్తారు. టీసీ మెంబర్లంతా కలిసి డబ్ల్యూ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకుంటారు. తొలి దశలో సాగునీటి సంఘాలకు, రెండో దశలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు పూర్తి చేస్తారు. మూడో దశలో ప్రాజెక్ట్ కమిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కమిటీలోని చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను ఎంపి చేస్తారు. ఈ ప్రకియ ఏఏ తేదీల్లో ముగిస్తారన్నది నోటిఫికేషన్లో వెల్లడిస్తారు.

ఎమ్ఐ ట్యాంకులు, ఆర్ఎఫ్ఎంసీల వివరాలు ఇలా..

నియోజకవర్గం	ఎమ్ఐ ట్యాంకులు	ఆర్ఎఫ్ఎంసీ	హెచ్ఎల్సీ
రాయదుర్గం	12	06	04
కళ్యాణదుర్గం	25	02	00
ఉరవకొండ	11	00	01
మొత్తం	48	08	05

బీటీప్రాజెక్ట్ చైర్మన్ కుర్చీ కీలకం..
రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని గుమ్మఘట్ట, బ్రహ్మసముద్రం మండలాల్లో 12,400ల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే బీటీప్రాజెక్టు చైర్మెన్ కుర్చీ ఈ ఎన్నికల్లో కీలకం కానుంది. గుమ్మఘట్ట మండలంలోని ఎడమ కాలువ పరిధిలో 8,400 ఎకరాల ఆయకట్టుకు నాలుగు అధ్యక్షులు, బ్రహ్మసముద్రం మండలంలోని కుడి కాలువ పరిధిలో రెండు అధ్యక్షులు ఉంటాయి. ఈ ఆరుగురు అధ్యక్షులు కలిసి ప్రాజెక్టు చైర్మన్ను ఎన్నుకుంటారు. మంచిప్రోటోకాల్ కలిగిన ఈ కుర్చీపై కూటమి నేతలు కన్నేశారు. తమకంటే తమకంటూ నేతల మధ్య పోరు నడుస్తోంది.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి
ఏకాభిప్రాయంతో కాకుండా అంతా ఏకపక్షమై


బీటీ ప్రాజెక్ట్

సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. 2013లో సుప్రీంకోర్టు కూడా ఈ దిశగా ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. గత టీడీపీ హయాంలోనూ దానికి విరుద్ధంగా ఓ జీవో తీసుకొచ్చి 2015 సెప్టెంబర్లో ఏకాభిప్రాయంతో ఎన్నికలు నిర్వహించారని తప్పుపట్టారు. ఇలా కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

రెండు రోజుల్లో షెడ్యూల్
సాగునీటి సంఘాల ఎన్నికలకు ఒకటి, రెండు రోజుల్లోనే షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ మైనర్ ఇరిగేషన్ డీఈలు వెంకటరాముడు, దామోదర్, రాములు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి సామాచారం సిద్ధం చేశామని వివరించారు. షెడ్యూల్ వెలువడగానే ప్రక్రియ మొదలు పెడుతామన్నారు.

వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు


కళ్యాణదుర్గంలో వాల్మీకి జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ శ్రేణులు


కొనకొండ్లలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి


రాయదుర్గం: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

- జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడని, మహర్షి ఆశయాలను కొనసాగిద్దామని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ అన్నారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలోని స్థానిక వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపల్ చైర్మన్ రాజ్కుమార్, జడ్పీటీసీ బొమ్మన్న, కన్వీనర్లు గోపారం శ్రీనివాసులు, సర్వోత్తమ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, నాయకులు తిరుమల వెంకటేశులు, గోళ్ల సూరి, ములకనూరు గోవిందు, వెంకటేశులు, బొమ్మయ్య, సత్తి, కరణం రాహుల్, లాయర్లు హనుమంతరెడ్డి, రామాంజినేయులు, ఉమాపతి, రేవన్న, పరంధామరెడ్డి, కామక్కపల్లి మల్లి, కృష్ణమూర్తి, రామాంజినేయులు, బిక్కి హరి, శ్రీకాంత్, చందనా శివాజీ, ప్రియాంక, రఘు, హనుమంతరాయుడు, చంద్రశేఖర్రెడ్డి, భీమేష్, వన్నూర్రెడ్డి, ఎంఎస్ రాయుడు, రామ్మూర్తి, నాగరాజు, మంజు, నరసింహులు, అఫ్జల్, అక్కులప్ప, షేక్షావలి, చరణ్, చిరు, వంశీ, ఆంజినేయులు, సోమశేఖర్, రామిరెడ్డి పాల్గొన్నారు.

మానవాళికి ఆదర్శం వాల్మీకి జీవితం
రాయదుర్గం: మహర్షి వాల్మీకి జీవితం మనవాళికి ఆదర్శమని వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ పొరాళ్ల శిల్ప, స్థానిక కౌన్సిలర్ పైతోట సంజీవ కొనియాడారు. గురువారం మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకొని పైతోటలో వాల్మీకి విగ్రహానికి పూలమాలు వేశారు. వాల్మీకి సోదరులతో కలసి వారు విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో వాల్మీకి నాయకుడు రాతిబావివంక హనుమంతరాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు పైతోట సంజీవ, గౌని లావన్య, శ్రీలక్ష్మి, నాయకులు పొరాళ్ల శివ, బోర్వెల్ ఆనందరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మండలాల్లోనూ వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు.

ఉరవకొండ: ఉరవకొండలో గురువారం వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. స్థానిక చాబాల రోడ్డు వద్ద ఉన్న చిన్నచెరువు కట్ట నుంచి వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని వాహనంలో ఉంచి విశేషంగా అలంకరించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా వాల్మీకి సంఘం నేతలు ర్యాలీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ముండాసు ఓబుళేసు, సుశీలమ్మ, ఇంద్రావతి సురేంద్ర, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. గురువారం వజ్రకరూరు మండలం కొనకొండ్లలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహర్షి అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్ర, వాల్మీకి సంఘం నాయకులు విజయ్భాస్కర్, చుక్కా రాజు,ఓబుళనాయుడు, రాంబాబు, రామాంజినేయులు, మునయ్య, హనుమంతు పాల్గొన్నారు. గుంతకల్లు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీనందు వివేకానంద పార్కులో వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. బోయ తిమ్మప్ప ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోనూ, చాబాలలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు రాకెట్ల శ్రీరాములు, నాయకులు అనిల్, రాము, రాకెట్ల వెంకటేష్, తలారి శివ, ఉచ్చక్కగారి రామచంద్ర, రాకెట్ల శీనా, శ్రీరాములు, రామస్వామి, ఓబుళేసు, చంద్రా, గురుస్వామి, గెద్దిరాళ్ల శివకృష్ణ, తలారి శీనా, తలారి గోవిందు, శివానంద, సాగర్, శివ, తలారి శ్రీనివాసులు, భూమన్న, జల్ల రామాంజినేయులు, గెద్ది రాళ్లశేఖర్, సర్పంచులు సోమశేఖర్రెడ్డి,మల్లెల జగదీష్, కార్యదర్శులు నాగరాజు,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండి కిష్టప్ప ఆధ్వర్యంలో తొలుత పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మంటపంలో జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం శాంతినగర్లోని పార్కులో భక్తకన్నప్ప విగ్రహం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ సాగింది. అనంతరం వాల్మీకి విగ్రహం వద్ద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సంఘం నాయకులు మల్కన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి పూజలు
రాయదుర్గంటౌన్: రాయదుర్గంలోని వాల్మీకి ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి ఉద్యోగ సంఘం నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు రామాంజనేయులు, రామకృష్ణ, సిద్దేశ్వర, చన్నవీర, ఈశ్వర్, రామన్న, వేణు, మధు పాల్గొన్నారు.

శెట్టూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు అధికారికంగా మహర్షి వాల్మీకి జయంతిని గురువారం నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురాంరావు, సిబ్బందితో వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, నాయకులు నాగేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కంబదూరు: మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు మీసేవ కుమార్ ఆధ్వర్యంలో బీములకుంట రోడ్డులో ఉన్న వాల్మీకి మహర్షి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ బాలకిషన్కు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు పోలీసు హనుమంతరాయుడు, తలారి నాగార్జున, హరి, రమేష్, బూసప్ప, హోటల్ రామన్న, నాగేంద్ర, పల్లెప్ప, సురేష్, మూర్తి, తిమ్మ, వీఆర్వో సూరినారాయణ పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని అంకంపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రుద్రానంద, నాయకులు శ్రీనివారెడ్డి, వాల్మీకి యువసేన సభ్యులు వాల్మీకి నాయకులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఉద్దేహాళ్, గోవిందవాడ, దర్గాహొన్నూరు, హరేసముద్రం తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామకృష్ణ, వన్నూరుస్వామి, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

రాయదుర్గం: పట్టణంలోని వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి తాలూక అధ్యక్షులు బండి కిష్టప్ప ఆధ్వర్యంలో పాత టవర్క్లాక్ వద్ద మహర్షి విగ్రహానికి పూలమాలు వేశారు. పట్టణంలోని బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నదానం చేశారు.

గుమ్మఘట్ట: మండలంలోని భూపసముద్రం, పూలకుంట, తాళ్లకెర, కె.పి.కుంటలో వాల్మీకి జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. వాల్మీకి చిత్రపటాలను ఊరేగించారు.

వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలి

బ్రహ్మసముద్రం: వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ అన్నారు. గురువారం పాలవెంకటాపురంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ముందుగా సీతారామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, ఎంపీపీ చంద్రశేఖర్రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్రెడ్డి, రేవన్న, ఎంపీటీసీ వరలక్ష్మి, నరసింహులు, కరణం రాహుల్, గోళ్ల సూరి, ముకలనూరు గోవిందు, కృష్ణమూర్తి, రామాంజనేయులు, హనుమంతరెడ్డి, నాగరాజు, భీమేష్, రామ్మూర్తి, ఎంఎస్ రాయుడు, చందనా శివాజీ, ప్రియాంక, హనుమంతరాయుడు, రాజగోపాల్, బొమ్మయ్య, రాము, రవి, శివన్న, పిల్లలపల్లి అంజి, రంగయ్య, మహేష్స్వామి, గోవిందు, నటరాజ్, శివన్న, ధనుంజయ, భీంరాజ్, లింగమయ్య, నాగరాజు, చరణ్, వంశీ, రామిరెడ్డి, జానీ, మంజు, ఓబిలేశు, శ్రీకాంత్, పాల్గొన్నారు.


వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన మాజీ ఎంపీ రంగయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ


పైతోటలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు


ఉరవకొండలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న నాయకులు



ఉరవకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

క్లుప్తంగా

అభివృద్ధి పరచడమే లక్ష్యం

కూడేరు: గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాన్నదే లక్ష్యమని పంచాయతీ రాజ్ డీఈ రసూల్ తెలిపారు. గురువారం పల్లె పండగలో భాగంగా కొర్రకోడు, జల్లిపల్లిలో అభివృద్ధి పనులకు డీఈ రసూల్, ఎంపీడీఓ కుల్లాయి స్వామి, ప్రజా ప్రతినిధులు భూమి చేశారు. సర్పంచులు చంద్రశేఖర్, ఉమామహేశ్వరి, ఎంపీటీసీలు శివలాల్ రెడ్డి, శ్రీదేవి, పీఆర్ ఏఈ రమణయ్య, ఆర్డబ్ల్యూ ఎస్ జేఈ నాగ దివ్యా, ఏపీఓ తులసీ ప్రసాద్ పాల్గొన్నారు.

జంబుకేశ్వరుడికి పూజలు


అలంకరణలో జంబుకేశ్వుడు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన జంబుకేశ్వరుడు సుగంధ పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గురు వారం పౌర్ణమిని పురస్కరించుకుని భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి,స్వామి వారిని దర్శించుకున్నారు. దాత కిశోర్ సహకారంతో స్వామి వారిని సుగంధపుష్పాలతో అలంకరించారు.

బాధితులకు పరామర్శ


బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కంబదూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మాజీ ఎంపీ తలారి రంగయ్య గురువారం పరామర్శించారు. కదిరిదేవరపల్లికి చెందిన గొల్ల భూలక్ష్మీ,గొల్ల కార్తీన్ అనే వారు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్ర మాదశావత్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యా రు. అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రంగయ్య పరామర్శించారు. వైఎస్సార్సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, నాయకులు ఎర్రంపల్లి కృష్ణమూర్తి, సర్పంచ్ నరసింహులు, గోపాల్ యా దవ్, దీప, ప్రియాంక.లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ


వెండికిరీటం అందిస్తున్న దృశ్యం

కణేకల్లు: గురుపౌర్ణమి పురస్కరించుకొని కణేకల్లులోని షిర్డీసాయిబాబాకు వైఎస్సార్సీపీ నాయకులు, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి కుటుంబ సభ్యులు రూ.లక్ష విలువజేసే వెండి కిరీటాన్ని వితరణ చేశారు. పీఎన్ఆర్తోపాటు ఆయన సోదరుడు, ఎన్ఆర్ఐ పాటిల్ సత్యనారాయణరెడ్డి, కుమారుడు పాటిల్ రవీంద్రరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు పీఎన్ఆర్ కుటుంబ సభ్యులు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్రెడ్డి, వైస్ ఎంపీపీ పాటిల్ రాధమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు పాటిల్ చెన్నకేశవరెడ్డి, ఆలే రి లక్ష్మీకాంతరెడ్డి, గోవర్ధన్, అంబాపురం భాస్క ర్ రెడ్డి, గోపులాపురం క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

ఆధార్ సీడింగ్పై నిర్లక్ష్యం తగదు


ఆవులెన్న పీఏసీఎస్ సీఈఓ మల్లికార్జునపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆర్డీఓ వినూత్న

బెళుగుప్ప: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలోని రైతుల ఖాతాలకు ఆధార్ సీడింగ్ చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని సీఈఓపై అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీఓ వినూత్న ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆవులెన్న లోని పీఏసీఎస్ను ఆర్డీఓ వినూత్న తనిఖీ చేశారు. మండలంలోనే పెద్ద సొసైటీ అయిన ఆవులెన్న సహకార సంఘం పరిధిలో మొత్తం 6,645 మంది రైతులు ఖాతాలు ఉన్నాయని, కేవలం 1150 మాత్రమే రైతుల ఖా తాలకు ఆధార్ సీడింగ్ పూర్తి చేయడం సరికాదని సీఈఓ మల్లికార్జునపై ఆర్డీఓ మండిపడ్డారు.

పేకాట రాయుళ్ల అరెస్టు


పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసిన ఎస్ఐ

విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్లు గ్రామ శివారులో ఎస్ఐ ఖాజాహుస్సేన్ పేకాట స్థావారంపై గురువారం దాడులు చేశారు.ఐదుగురిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.10వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్సపొందుతూ బాలుడు మృతి

వజ్రకరూరు: వజ్రకరూరు గ్రామానికి చెందిన వేముల సురేంద్ర(13) అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

ముగిసిన పుణ్యారాధన


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వజ్రకరూరు: ప్రతి ఒక్కరూ మంచి గుణాలను అలవర్చుకుని ముందుకు సాగాలని వివిధ మ ఠాల పీఠాధిపతులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గంజికుంటలోని ఉమామహేశ్వర గురుపీఠంలో ఆశ్రమ ధర్మకర్త మఠం ఉమాదేవి ఆధ్వర్యంలో శివస్వరూపానందగిరి గురువర స్వాముల 27వ పుణ్యారాధన మహోత్సవం ముగిసింది. పీఠాధిపతులు ప్రణవానందగిరి గురుస్వామి , గురుచరణానందగిరిమాతాజీ , శ్రీగురుసేవానందస్వామి, అభినవశంకరానంద స్వామి, శివానందమాతాజీ, శ్రీమహేశ్వరానంద గురుస్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో ఆశ్రమ ధర్మకర్త మఠం ఉమాదేవి, కార్యకర్తలు హరిప్రసాద్, మామాని రామ లింగప్ప, జోహార పురం లక్ష్మన్న, విరూపాక్షి,మల్లికార్జున, బసవరాజు, రామాంజనేయు లు, ఆశ్రమ భక్త మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కళ్యాణదుర్గం రూరల్: హోటళ్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లలో శుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవని మున్సిపాల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ సూచించారు. గురువారం పట్టణంలోని హోటళ్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్ల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చికెన్, మటన్, చేపలు నిల్వ చేసి విక్రయించడం నేరమన్నారు. మున్సిపాల్ అధికారులు, పాల్గొన్నారు.

పప్పుశనగ ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలన

బెళుగుప్ప: మండల కేంద్రంలోని శ్రీవినాయక సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ కేంద్రాన్ని వ్యవసాయశాఖ సీడ్ ప్రాసెసింగ్ పర్యవేక్షణ అధికారులు వాసుకీరాణి, ఏఓ పృథ్వీసాగర్ గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ సీడ్స్ విభాగం అధికారి సురేష్, నిర్వాహకులు వెంకటనాయుడు, వెంకటేశులు పాల్గొన్నారు.

నాకాబందీ

విడపనకల్లు: మండల పరిధిలోని పెద్ద కొట్టాలపల్లిలో గురువారం తెల్లవారుజామున ఎస్ఐ ఖాజాహుస్సేన్ ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు. గతంలో పెద్ద కొట్టాలపల్లిలో బీసీ,ఎస్సీ కాలనీలో కర్ణాటక మద్యం విక్రయాలు జరిపిన ఇళ్లలో సోదాలు చేశారు.

ఎడతెరపిలేకుండా వర్షం

బెళుగుప్ప: మండలంలో రెండు రోజులుగా ఎడ తెరపి లేకుండా జడివాన కురుస్తోంది. దీంతో రైతులు, మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్న వారు ఆందోళన చెందుతున్నారు. గత రెండురోజులుగా మండల వ్యాప్తంగా 23.6 మిల్లీమీటర్లు, 17.4 మిల్లీ మీటర్లు చొప్పున వర్షపాతం నమోదయ్యిందని ఏఓ పృథ్వీసాగర్ తెలిపారు. బెళుగుప్ప, అంకంపల్లి, జీడిపల్లి తదితర గ్రామాల్లో కొందరు వేరుశనగ నూర్పిడి చేస్తున్న రైతులకు పశుగ్రాసంతో పాటు వేరుశనగ కాయలు నల్లబారిపోయి నష్టం వాటిల్లింది. జడివానతో గురువారం గంగవరం గ్రామంలోని మఠం తిప్పేస్వామి ఇళ్లు కూలిపోయింది.



బెళుగుప్ప, రాయదుర్గంలో కూలిన మట్టి మిద్దెలు

కూలిన మట్టిమిద్దె, తప్పిన ప్రమాదం
రాయదుర్గంటౌన్: అల్పపీడన ప్రభావం రాయదుర్గంలో మూడోరోజు గురువారం కూడా వాన కురిసింది. రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. కూరగాయల మార్కెట్ వద్ద రహదారులు బురదమయంగా మారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నేతాజీ రోడ్డులో జీన్స్ జాబ్ వర్క్ నిర్వహించే ఓ మట్టి మిద్దె కుప్పకూలింది. అయితే ఆ సమయంలో ఎవరూ లేరు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో గురువారం ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో 23 మి.మీటర్ల వర్షాపాతం నమోదైంది. బీటీపీకి వరదనీరు కొనసాగుతుండడంతో 1,648.2 అడుగులకు నీటిమట్టానికి చేరుకుంది.

విడపనకల్లు: మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా జోరుగా జడివాన కురిసింది. కంది, ఆముదం, వరి, పత్తి, వేరు శనగ, తదితర పంటలకు ఎంతో ఊరట కలిగిందని రైతులు తెలిపారు. నల్లరేగడి భూములో వేరుశనగ విత్తన సాగుకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు.

కంబదూరు: మండలంలో బుధవారం ఉదయం నుంచి తెల్లవారు జాము వరకు 47.4 మిల్లిమీటర్ల భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి అండేపల్లి.డీ.చెన్నేపల్లి గ్రామాల్లో రెండు పూరిళ్లు నేలకూలాయి. దీంతో తీవ్ర నష్టం జరిగింది. ఇళ్లలో నుంచి బయటకు రాలేకపోయారు. గ్రాసం లేక మూగజీవాలు అల్లాడిపోయాయి. గ్రామీణ రహదారులు బురదమయంగా మారాయి. విద్యుత్ తీవ్ర అంతరాయం ఏర్పాడింది. తహసీల్దార్ కార్యాలయం వర్షం నీటికి పూర్తిగా తడిసిపోయింది. దీంతో సిబ్బంది కార్యాలయంలో కుర్చొవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. పలు రికార్డులు, కంప్యూటర్లు వర్షానికి తడిసిపోయాయి.

చిరుత సంచరిస్తోందని ప్రచారం

బెళుగుప్ప: మండలంలోని గంగవరం గ్రామ సమీపంలోని వ్యవసాయ తోటల వద్ద గురువారం చిరుత పులి సంచరిస్తోందని వాట్సాప్ గ్రూపుల్లో హల్చల్ చేయడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు. కొందరు చిరుత అడుగులు ఫొటోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో పెట్టారు. దీంతో రైతులు వ్యవసాయ తోటల్లోకి వెళ్లాలంటే జంకుతున్నారు. విషయంపై మండల అటవీశాఖ బీట్ ఆఫీసర్ పెద్దన్నను అడగ్గా తాము వాట్సాప్ గ్రూప్ల్లో వచ్చిన చిరుత అడుగులు పరిశీలించామని, అవి చిరుత పాదముద్రలు కావన్నారు.

బోరంపల్లి సమీపంలో చిరుత సంచారం
కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బోరంపల్లి గ్రామం సమీపంలో గురువారం గంగవరం వెళ్లే రహదారిపై అరటితోట పరిసర ప్రాంతాల్లో చిరుత కనిపించినట్లు రైతులు, వాహనదారులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.